
## శ్రీశైల మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు.. మంత్రిని ఆహ్వానించిన దేవస్థాన ఈవో.

**నంద్యాల ఫిబ్రవరి 8,ప్రభాతవార్త ప్రతినిధి :**
మహోత్సవాలకు సన్నద్ధతపై ఈ నెల 10 వ తేదీ మంత్రుల కమిటీ సమీక్షా సమావేశం శ్రీశైలంలో అత్యంత వైభవంగా నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల కోసం విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆలయ అధికారులను ఆదేశించారు. నేడు సచివాలయంలోని ఆర్ బీ శాఖా మంత్రి కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, ఆలయ పండితులు మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీశైలంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. మహాశివరాత్రిని పురస్కరించు కుని శ్రీశైలంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల సన్నద్ధతపై ఈ నెల 10 వ తేదీన శ్రీశైలం ఆలయ కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు మంత్రుల కమిటీ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరగనుంది.. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లు, భక్తుల సౌకర్యార్థం తీసుకుంటున్న జాగ్రత్తలు, భద్రతా చర్యలపై ఆలయ ఈవోని మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా మంత్రికి శ్రీశైల మల్లిఖార్జున స్వామి - భ్రమరాంబ అమ్మవార్ల ప్రతిమను, ఆలయ డైరీ, క్యాలండర్ ను ఈవో అందజేయడం జరిగింది.. మంత్రికి స్వామి వార్ల తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆలయ పండితులు వేదాశీర్వచరం అందజేయడం జరిగింది..



## సాగునీటి హక్కుల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**
కర్నాటక ప్రభుత్వం తుంగభద్ర నదిపై కంబళనూరు -చిలకలపర్వి మధ్య నిర్మించతలపెట్టిన బ్రిడ్జి కమ్ బ్యారేజి నిర్మించేందుకు చేస్తున్నటువంటి ప్రయత్నాన్ని జిల్లా టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి వ్యతిరేకించారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నాటక ప్రభుత్వం కౌతాళం మండలం కంబళనూరు-చిలకలపర్వి మధ్య 0.35 టిఎంసి సామార్థ్యంతో బ్రిడ్జి కమ్ బ్యారేజ్ నిర్మాణానికి ప్రయత్నాలు చేసు_ందని మంత్రాలయం-చిన్నమంచాల మధ్య 0.31 టిఎంసిల సామార్థ్యంతో మరో బ్రిడ్జి కమ్ బ్యారేజి నిర్మాణం కోసం ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. ఎట్టిపరిస్థితుల్లో చిలకలపర్వి -కంబళనూరు బ్యారేజి కమ్ బ్రిడ్జినిర్మాణాన్ని అనుమతించే ప్రసక్తిలేదని ఇది అంతరా ష్ట్ర జల వివాదంగా మారే అవకాశం ఉంది. నిజంగా కర్నాటకు చిత్తశుద్ధి ఉంటే ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించాలన్నారు. తుంగభద్ర జలాల వినియోగంపై ఆంధ్ర, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల జలవనరుల నిపుణులతో కమిటి వేసి ఆ కమిటి నివేదిక ఆధారంగా కేంద్ర జలసంఘం అమోదంతోనే ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె నాగేంద్ర, వై నాగేశ్వర్‌యాదవ్, పి రవికుమార్, జె తిరుపాల్‌బాబు, ఎల్లప్ప, ఎస్ ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏది తినాలన్నా, కల్తీ కల్తీ..!

- పాల ప్యాకెట్ నుంచి అల్లం పేస్ట్ వరకు అన్నింట్లోను నకిలీలు
- హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లల్లో నాసిరకం నూనెలు
- మరిగించిన నూనెలనే తిరిగి వాడకం
- అనారోగ్యంతో ఆసుపత్రిపాలవుతున్న ప్రజలు



**ఆలూరు మండలంలో కల్తీ .. ఆహారం కారణంగా ఆసుపత్రిపాలవుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఆలూరు జనరల్ ఆసుపత్రి విభాగం దీని పై శ్రద్ధ చూపకపోవడంతో నగరంలో కల్తీకి అడ్డుకట్ట పడటంలేదు. అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తున్న ఆలూరులో మాత్రం కల్తీలో కూడా నంబర్ వన్‌గా మారనుందన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.**





**ఆలూరు రూరల్, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**
ముఖ ్యంగా ప్రజా ఆరోగ్యంతో ముడిపడిన ఉన్న నిత ్యవసర వస్తువులను సైతం కృత్రిమంగా తయారుచేసి విక్రయిస్తునా ్నరు. హైడ్రోజన్ పెరాక్సైడ్ వంటి కెమికల్స్‌ను కలిపి తయారు చేస్తున్నారు. అల్లం, కారం, పసుపు, జిలకర, గసగసలు, మిరియాలు ఇలా ఒకటేమిటి ఇంట్లో వంట గదిలో ఉండే ఆహార పదార్థాల తయారికి ఉపయోగించేవన్ని నకిలీవి తయారు చేస్తున్నారు. కారంలో కృత్రిమ రంగు, ఇటుకపొడి, రంపపు పొట్టు, సపోట విత్తనాలు, బట్టల సోడా, చక్కెర, కుళ్లిన అరటి పండ్ల గుజ్జు, ఆలుగడ్డలు వేసి అల్లం పేస్ట్ వంటివి కలుపుతున్నారు. అలాగే వంటింట్లో వాడే నూనెలో చనిపోయిన పందులు, పశువులు, ఇతర జంతువుల కబేళాల నుంచి నూనెలు తయారు చేస్తున్నారు. అలాగే చిన్న పిల్లలు తాగే పాలు సైతం కృత్రిమంగా తయారు చేస్తున్నారు. యూరియా, సర్ఫ్ మిశ్రమాలను కొద్ది శాతం పాలల్లో కలిపి విక్రయిస్తున్నారు. ఇలా ఆలూరు పట్టణంలో అడ్డగోలుగా కల్తీ సరుకులను యథేచ్ఛగా మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ముఖ్యంగా మెయిన్ బజారు, అరికెర రోడ్డులో, బళ్లారి రోడ్డులో సంబంధిత అధికారులు వీటి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మహాకుంభమేళాకు వెళ్ళే జిల్లా ప్రజలకు ప్రత్యేక రైళ్ళు

**- నంద్యాల ఎం.పి.బైరెడ్డి శబరి**

**నంద్యాల హాస్పటల్,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:**
ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు వేళ్ళే నంద్యాల జిల్లా ప్రజలకు(భక్తులకు) రైల్వేశాఖ శుభవార్త నంద్యాల జిల్లాలోని డోన్, కర్నూలు రైల్వే స్టేషన్ మీదుగా మహాకుంభమేళా కోసం వెళ్ళే భక్తులకు ప్రత్యేక రైలు సౌకర్యం దక్షిణ మధ్య రైల్వే కల్పించిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడిపి డిప్యూటి ఫ్లోర్ లీడర్ డాక్టర్.బైరెడ్డి శబరి తెలిపారు. శనివారం విలేకర్లతో ఎం.పి.మాట్లాడుతు 07117/07118 నెంబర్ గల రైలు తిరుపతి-దానపూర్-తిరుపతి రైలు నంద్యాల జిల్లాలోనిఇ డోన్ జంక్షన్ రైల్వే స్టేషషన్ నుండి ఈ నెల 15న 6.30 కు బయలుదేరి ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కి 16వ తేదీ ఆయంత్రం 5.30 గంటలకు చేరుకుంటుందని, తిరుగు ప్రయాణం 17వ తేద రాత్రి 8.30 గంటలకు ప్రయాగ్‌రాజ్‌లో బయలు దేరి డోన్ జంక్షన్‌కు 19వ తేద ఉదయం 5.45కు చేరుకుందని ఈ రైలు కర్నూలు, కాచిగూడా, నాగపూర్ మార్గాన ప్రయాగ్‌రాజ్‌కు వెళుతుందని ఎం.పి.తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.



## మీ కోసమే పరిష్కార వేదికలు

**: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**నందికొట్కూరుటౌన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అదేశాల మేరకు ప్రతి గ్రామంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికలు నిర్వహించడం జరుగుతుందని, ఈ వేదికలు మీ కోసమే అని ప్రజలనుద్ధేశించి నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శనివారం మండలంలోని అల్లూరు గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ గతంలో ప్రజలకు తలెత్తే సమస్యలు పరిష్కరించుకోవాలంటే మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగే పరిస్థితి ఉండేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కారం అయ్యేలా సీఎం చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారన్నారు. పల్లెల్లో ప్రజలు నిత్యం వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉంటారని, ఏదైనా సమస్యలు వస్తే వారు మండల కేంద్రాలకు వచ్చి అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలంటే సమయం వృథా కావడమే కాకుండా వారికి రానుపోను చార్జీలు ఖర్చు అయ్యేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలు నివాసం ఉండే గ్రామంలోనే ఏ సమస్య అయినా ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అధికారుల దృష్టికి తెస్తే వెంటనే వాటిని పరిష్కారం లభిస్తుందన్నారు. ఇంతటి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## రహదారిపై గుంతలు..
# ప్రయాణానికి తిప్పలు

**కొత్తపల్లె, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః** కొత్తపల్లె మండలంలోని బావాపురం గ్రామంలో ప్రధానరహదారిపై గుంతలు పడి మురుగునీరు ఆగడంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈరహదారిపై నిత్యం ఆత్మకూరు పట్టణానికి 15 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో ఈదారిలో కిందపడి గాయాలుపాలైన సంఘటనలు అనేకం అని ద్విచక్రవాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# శ్రీశైలంలో మద్యం సేవిస్తూ పట్టుబడిన.. వైసిపి నాయకుడు

**: ఇంజనీరింగ్‌శాఖ ఏఈ పై వేటు..!**

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి08,ప్రభాతవార్త**
శ్రీశైలక్షేత్రంలో నిబంధనలు పాటించాల్సిన అధికారే వాటిని తుంగలో త్రొక్కి క్షేత్రపరిదిలో మద్యం సేవించడం, పోలిసులకు పట్టుబడటం క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. చట్టంను, భక్తుల మనోబావా లను గౌరవించాల్సిన వారే మద్యం త్రాగుతూ పట్టుబడడం ఎంత వరకు సమంజసం అంటున్నారు క్షేత్రవాసులు. దేవదాయ దర్మదాయ చట్టంను ఉల్లంఘించి శ్రీశైలదేవస్థానంలో శుక్రవారం రాత్రి వైసిపి మైనార్టి నాయకుడు ఎం.ఎ. రజాక్, దేవస్థానం ఇంజనీరింగ్‌శాఖ వాటర్ సప్లయ్ విభాగంలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగి ఏఈ ఇంట్లో మద్యం సేవిస్తూ పోలిసులకు పట్టుబడ్డారు. నిబందనలు ఉల్లంఘించి మద్యం సేవిస్తూన్నరన్న సమాచారం పోలిసులకు తెలియడంతో హుటాహుటిన ఏఈ ఇంటి వద్దకు చేరుకోని వైకాపా నాయకుడిని, ఇంజనీరింగ్‌శాఖ ఏఈని ఇరువురిని అదుపులోకి తీసుకోని పోలిసులు స్టేషన్‌కు తరలించారు. వీరిపై కేసు నమొదు చెసి దర్యాప్తు చెస్తున్నట్లు ఒకటవ పట్టణ సిఐ ప్రసాదరావు తెలిపారు. గతంలో వైకాపా నాయకుడు ఎం.ఏ రజాక్ చరవాణి ద్వారా సంబాషిస్తూ నేను డిఎస్పిని అని పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడిన సంఘటన అప్పట్లో వైరల్‌గా మారింది. ఈ సంఘటనపై కేసు కూడా శ్రీశైలం పోలిస్టేషన్‌లో కేసు నమొదు అయినట్లు విశ్వసనీయ సమాచారం.

**ఇంజనీరింగ్‌శాఖ ఏఈపై చర ్యలు:**
శ్రీశైలదేవస్థానంలో ఇంజనీరింగ్‌శాఖ వాటర్ సప్లయ్ విభాగంలో విధులను నిర్వర్తిస్తున్న ఏఈ రాజేష్ నిబందనలు ఉల్లంఘించి ప్రవర్తించడంపై దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు విధుల నుండి తోలగిస్తూ శనివారం నాడు ఉత్తర్వులను జారి చేసారు. ఈక్రమంలోనే దేవదాయశాఖ ఉన్నాతాధికారులకు కూడా సమాచారం తెలియపరిచారు.

**దేవదాయ దర ్మదాయ చట్టం అమలు జరిగినట్లేనా:** నిబంధనలు ఉల్లఘించి మద్యం సేవించి శ్రీశైలక్షేత్రంలో పట్టుబడిన వైకాపా నాయకుడు, ఏఈకి ఇరువురికి నిబంధనల ఉల్లంఘన ప్రకారం పోలిసులు కేసు నమొదు చేస్తే మరోక మారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని చర్చానీయాంశంగా మారింది.





# ప్రజా సమస్యల పరిష్కార ప్రజా వేదిక.. గ్రీవెన్స్

**నంద్యాల ఫిబ్రవరి 8,ప్రభాతవార్త ప్రతినిధి :**
నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార ప్రజా వేదిక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్‌నంద్యాల ... ప్రజాసమస్యలను నేరుగా విని పరిష్కరించేందుకు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ప్రజల నుంచి వినతులను స్వీకరించి సానుకూలంగా స్పందించి త్వరితగతిన వాటి పరిష్కారం కొరకు అధికారులను ఆదేశించిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత పాలకులు ప్రజలను గాలికివదిలేసి పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. నంద్యాల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి గత పాలకులను కలిసే పరిస్థితే లేకపోవడంతో దళరులను నమ్మి మోసపోయరన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం చేస్తూ సంక్షేమ రాజ్యం నిర్మిస్తున్నామన్నారునంద్యాలలో తానే స్వయంగా ప్రతి శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గ్రీవెన్స్ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను నేరుగా విని అక్కడికక్కడే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలకు (పింఛన్లు , ఇంటి స్థలాలు , రేషన్ కార్డులు) లకు సంబంధించిన వినతులను స్వీకరించి వాటిని తానే స్వయంగా నమోదు చేసుకొని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.




# హరిహర క్షేత్రంలో ముగిసిన.. బ్రహోత్సవాలు..!

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః**
స్థానిక సంకల్పాగ్ నందు వున్న హరి హర క్షేత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత ్సవాలు నేటి ముగిశాయి. గత నెల 30న ధ్వజారోహణతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు పదిరోజుల పాటు వైభవంగా నిర్వహించారు. శనివారం పవిత్ర తుంగభద్ర నదిలో పండితులు స్వామివారికి శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించి బ్రహ్మోత ్స వాలకు ముగింపు పలికారు. స్వామివారికి చక్రస్నానం నిర్వహిస్తున్న సందర్భంలో మూడు గరుధ పక్షులు వచ్చి చక్రస్నానం నిర్వహిస్తున్న పైభాగంలో ప్రదక్షిణలు చేసి వెళ్లడం భక్తులను ఆశ్చర్యానికి గురిచేసింది. పదిరోజుల పాటు భక్తిశ్రద్ధలతో తిరుమలలో నిర్వహించేవిధంగానే ఇక్కడ కూడ నిర్వహించడం వల్ల స్వామివారికి అనుగ్రహం వల్లనే గరుధ పక్షులు ప్రదక్షిణలు చేశాయని భక్తులు చెప్పుకుంటున్నారు. అలాగే చక్రస్నానానికి ముందు తేలికంగా ఉన్నటువంటి స్వామివారి విగ్రహం చక్రస్నానం అనంతరం బరువెక్కి పోవడంతో కూడ వెంకటేశ్వరస్వామి మహిమకు నిదర్శనమని పండితులు తెలిపారు. బ్రహ్మోత ్సవాల ముగింపు కార్యక్రమంలో నగర బ్రహ్మాణ సంఘం నేతలు దుర్గా ప్రసాద్, శ్రీధర్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి ఎమ్మెల్యేలు అరాచకాలు చేస్తున్నారని జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడడం..
# విడ్డూరంగా ఉంది

**-ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**




**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః**
గత ఐదు సంవత ్సరాలు మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డిచేసిన అరాచకాలను పక్కన పెట్టి టిడిపి అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే టిడిపి ఎమ్మెల్యేలు అరాచకాలు చేస్తున్నారని మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డిమాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆమె మాటా ్లడుతూ వైసీపీ నాయకులకు, జగన్‌మోహన్‌రెడ్డికి పిచ్చిపట్టి ఊర్లవెంట తిరుగుతూ టిడిపిపై బురదజల్లుతున్నారని వారికి చికిత్స చేయించాల్సిన అవసరం ఉందని మా టిడిపి నాయకులు, కార్యకర్తలు అనుకోవడం జరుగుతుందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇంత వరకు ఎక్కడ కూడ 307కేసులు లేవని ఎక్కడైనా ఏమైనా జరిగి ఉంటే నిరూపించాలన్నారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు ప్రతి జిల్లా ఎస్పీకి రాష్ట్రంలో ఎక్కడా కూడ శాంతిభద్రతలకు భంగం కలుగకుండా చూడాలని, అలాగే ఏవరిని ఇబ్బంది పెట్టకూడదని అదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. టిడిపి పాలనలో అరాచకాలు చేస్తున్నారని అవినీతి చేస్తున్నారని ఇసుకకు డబుల్ అమౌంట్ తీసుకుంటున్నారంటూ మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. గత ప్రభుత్వంలో ఒక ఇల్లు కట్టుకోవాలంటే రెండు సంవత ్సరాలు ఇసుకకోసం ఎదురుచుసేవారని ఎద్దేవా చేశారు. పదే పదే స్కామ్‌లు జరిగాయ ంటూ మాజీ సిఎం మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఏదైనా ఉంటే అధారాలతో భయటపెట్టాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి కానీ ఇలా రోడ్లపై మాట్లాడితే ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆమె తెలిపారు.

## టీ బార్ మరియు టిఫిన్ హోటల్‌ను ప్రారంభించిన భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి



**శిరివెళ్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** స్థానిక మండల పరిధిలో టిడిపి నాయకుడు నవీన్‌కుమార్ ఆహ్వానం మేరకు శిరివెళ్లలో నవీన్ టీ బార్ అండ్ టిఫిన్ హోటల్‌ను ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు శ్రీకాంత్‌రెడ్డి, బిసి సిరా, కందూరి మోహన్‌రెడ్డి, సిద్దిఖ్, జానీ, షఫివుల్లా, బిసి అల్లాబకాష్, సిద్ది సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతికే గోకులం షెడ్లు - యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:** రైతన్నలు అభ్యున్నతి కోసమే గోకులం స్కీమ్‌ను కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందని యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి మౌలీశ్వరరెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లల్లో వైకాపా ప్రభుత్వం గోకులం షెడ్లను గాలికి వదిలేసిందన్నారు. 2024లో అఖండ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిలు రైతన్నల కష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ఐదెకరాలు ఉన్న ప్రతి రైతన్నకు గోకులం షెడ్ ఇవ్వాలన్న ఆలోచనతో తిరిగి ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని బండి మౌలీశ్వరరెడ్డి తెలిపారు. అదే విధంగా ఎవరైనా చిన్న, సన్నకారు రైతన్నలు దాదాపుగా పాడి ద్వారానే ఆధారపడి తమ జీవనాన్ని సాగిస్తుంటారని వారి పశుసంరక్షణ కొరకు సరైన సౌకర్యం కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గోకులం షెడ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. తాజాగా బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో రూ.4.60లక్షలతో నిర్మించిన గోకులం షెడ్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ మేరకు మండలంలోని రైతన్నల తరుపున ఇలాంటి మహత్తర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ మగ్బుల్, శివ సత్యంరెడ్డి, నాగేశ్వరరెడ్డి, మహేశ్వరరెడ్డి, శివశంకర్‌రెడ్డి, సంతోష్ కుమార్‌రెడ్డి, గ్రామ ప్రజలు, తేదేపా నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బెలూం గుహల అందాలు చూడతరమా..!




**కొలిమిగుండ్ల ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** బెలూం గుహలు ఆంధ్రప్రదేశ్ రాయలసీమలోనినంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలో మండల కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. భారత ఉపఖండంలో మేఘాలయ



గుహల తరువాత ఇవే రెండవ అతిపెద్ద గుహలుగా భావిస్తున్నారు. ఇప్పుడు కనుమరుగైన చిత్రావతి నది వల్ల నిత్యం ఉండే భూగర్భ జలాల ప్రవాహం వల్ల కొన్ని వేల సంవత్సరాల కాలంలో సహజంగా ఏర్పడిన గుహలు ఇవి. ఇవి ఎర్రమల ప్రాంతంలోని సున్నపురాతి నిల్వలలో ఏర్పడిన గుహల సముదాయంలో భాగం. ఈ సముదాయంలోని మరి కొన్ని గుహలు బిళ్ళ సురగం, సన్యాసుల, యాగంటి, యెర్రజరి, ముచ్చట్ల చింతమాను గుహలు. ఒక అంతర్జాతీయ పర్యాటక ప్రదేశంగా అలరారే ప్రత్యేకతలు ఎన్నో బెలూం గుహల సొంతం. పొడవైన సొరంగమార్గాలు, జాలువారే శిలాస్ఫటికాలు, రకరకాల శిలాకృతులు, అడుగడుగునా అబ్బురపరిచే అద్భుతాలు బెలూం గుహల ప్రత్యేకత. ముఖద్వారం కంటే 46 మీ. లోతున ఉండే పాతాళగంగ ఈ గుహల్లోకెల్లా లోతైన ప్రదేశం.

**చరిత్ర** బెలూం గుహలు పది లక్షల సంవత్సరాల క్రితం ఏర్పడినవని నిపుణుల అభిప్రాయం. సా.శ..పూ. 4,500 సంవత్సరాల ప్రాంతంలో అక్కడ మానవుడు నివసించినట్లు గుహల్లో లభించిన మట్టిపాత్రల ద్వారా తెలుస్తోంది. 1884లో మొదటిసారిగా రాబర్ట్ బ్రూస్ ఫూట్ అనే ఆంగ్లేయుడు బెలూం గుహల ఉనికి గురించి ప్రస్తావించాడు. తరువాత దాదాపు ఒక శతాబ్దం వరకు వాటి గురించి ఎవరి ద్వారా ప్రస్తావన జరగలేదు. 1982లో డేనియల్ గెబావర్ నాయకత్వంలో గుహలకు సంబంధించిన జర్మన్ నిపుణుల బృందం వీటిని సందర్శించి, పరిశీలించింది. బెలూం గుహల ఉనికి గురించి ఈ బృందం ద్వారానే బయటి ప్రపంచానికి ప్రముఖంగా తెలిసిందని చెప్పవచ్చు. ఈ బృందానికి రామస్వామిరెడ్డి, చలపతిరెడ్డి, మద్దులేటి అనే ముగ్గురు స్థానికులు సహకరించారు. 1988లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీన్ని రక్షిత స్థలంగా ప్రకటించింది. 2002 ఫిబ్రవరి నుంచి బెలూం గుహలను సందర్శించడానికి ప్రజలను అనుమతించారు. అప్పటినుంచి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఈ గుహలను, చుట్టుప్రక్కల ప్రాంతాలను అభివృద్ధి పరుస్తోంది. 1985లో బెలూం గుహలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనపరచుకుంది. 1999లో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ అధీనంలోకి వచ్చిన ఈ గుహలలో పర్యాటకుల కోసం 1.5 కిలోమీటర్ల దూరం వరకు సిమెంట్, స్లాబ్ రాళ్ళతో నడవటానికి అనుకూలంగా దారి నిర్మించారు.




గుహల అభివృద్ధి, విశేషాలుసహజత్వానికి లోపం రాకుండా బెలూం గుహల అందాలు ద్విగుణీకృతమయ్యే విధంగా విద్యుత్ దీపాలను అమర్చారు. దిగుడు బావి

**ప్రయాణం**

మాదిరిగా ఉన్న ప్రవేశద్వారాన్ని పూర్తి రూపురేఖలు మార్చేసి, భూమికి 20 మీటర్ల అడుగున ఉన్న గుహల్లోకి వెళ్లేందుకు మెట్లు నిర్మించారు. గుహల లోపల పర్యాటకులు ఆక్సిజన్ కోసం ఇబ్బంది పడకుండా ఉండేందుకు లోపలికి గాలిని పంపే ఆక్సిజన్ బ్లోయర్లు ఏర్పాటుచేశారు . గుహల్లోపల ఫౌంటెన్, కృత్రిమ కొలను ఏర్పాటు చేయటంతో, గుహలు మరింత అందాన్ని సంతరించుకున్నాయి. 2002లో బెంగళూరులో నిర్వహించిన టూరిజం అండ్ ట్రావెల్ ఫెయిర్‌లో బెలూం గుహలు అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా నిలిచాయి. గుహల అభివృద్ధికి గానూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థకు 2003లో భారత ప్రభుత్వం నుంచి నేషనల్ టూరిజం పురస్కారం లభించింది. బెలూం గ్రామ సమీపంలో గల చదునైన వ్యవసాయ భూమి అడుగున ఈ గుహలు ఉన్నాయి. ఈ గుహలకు దిగుడు బావి వంటి మూడు దారులు ఉన్నాయి. మధ్యలో ఉన్న దారి గుహల్లోకి ప్రవేశ ద్వారంగా ఉపయోగపడుతోంది. ఈ గుహల్లోకి వెళ్లేదారి



బిలంలా ఉంటుంది. దాంతో వీటిని బిలం గుహలుగా పిలిచేవారని, అదే పేరు కాలక్రమంలో బెలూం గుహలుగా మారిందని భావిస్తున్నారు. బెలూం గుహలు విశాఖపట్నం జిల్లాలోని బొర్రా గుహల కంటే పొడవైనవి. వీటిలో పొడవాటి మార్గాలు, విశాలమైన ఛాంబర్లు, మంచినీటి గ్యాలరీలు మొదలైనవి ఉన్నాయి. గుహల పైకప్పు నుంచి కిందికి వేలాడుతున్న స్పటికాల వంటి శిలాకృతులను ఖిస్టాలక్ టైట్‌ఖి లని, కింది నుంచి మొలుచుకొని వచ్చినట్లు కనపడే ఆకృతులను ఖిస్టాలగ్ మైట్‌ఖి లని అంటారు. వీటి రకరకాల ఆకారాలను బట్టి, స్థానికులు వీటికి కోటిలింగాలు, మండపం,



సింహద్వారం, పాతాళగంగ వంటి పేర్లు పెట్టి పిలుస్తున్నారు. సహజసిద్ధంగా ఏర్పడిన శివలింగం పర్యాటకులను భక్తిభావంలో ముంచుతుంది.

**చారిత్రక ప్రాముఖ్యత**

ఈ గుహల్లో ప్రచీన కాలంలో జైన, బౌద్ధ భిక్షువులు నివసించేవారనడానికి ఆధారాలున్నాయి. ఇక్కడ లభ్యమైన బౌద్ధమత అవశేషాలను అనంతపురంలోని మ్యూజియంలో ఉంచారు. బౌద్ధశకానికి పూర్వం నాటి పాత్రలు కూడా లభించగా అవి సా.పూ.4500 నాటివని ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) గుర్తించింది.

జీవశాస్త్ర విశేషాలు

అంధ్రాకాయిడ్స్ వర్గానికి చెందిన ఒక కొత్త ఆంత్రపాడ్‌ను పాతాళగంగ చేంబర్లో గుర్తించారు. కంటికి కనపడని ఈ చిన్న జీవికి అంధ్రాకాయిడ్స్ గెబావరి అనే పేరు పెట్టారు.

**గుహల్లోని ముఖ్య భాగాలు**

సింహద్వారం శిలాస్ఫటికాలతో సహజంగా ఏర్పడిన సింహం తల ఆకారంలోని తోరణం

కోటిలింగాల గది ఇక్కడ వేల కొద్దీ శిలాస్ఫటికాలు శివలింగాల ఆకృతిలో ఏర్పడి చూపరులను అబ్బురపరుస్తాయి. గుహ పైకప్పు నుంచీ, కింద నుంచీ పరిగిన శిలాస్ఫటికాలు కలుసుకుని ఏర్పడి స్తంభం ఒకటి ఇక్కడ ఉంది.

పాతాళగంగ ఇది నిత్యం ప్రవహిస్తూ భూగర్భంలోకి వెళ్ళిపోయే చిన్న ఏరు. ఇది ఆగ్నేయం నుంచి వాయువ్య దిశకు ప్రవహిస్తుంది. గుహలకు 2 కి.మీ దూరంలో ఉన్న



బెలూం ఊరులోని ఒక బావి వద్దకు ఈ పాతాళగంగ ప్రవహిస్తుంది అని నమ్మిక.

సప్తస్వరాల గుహ ఇక్కడి శిలాస్ఫటికాలని కర్రతో కాన్నీ వేళ్ళతో కానీ మీటినప్పుడు సంగీతం లాగా వినిపిస్తుంది. దీన్ని 2006లో పర్యటకులకు అందుబాటులోకి తెచ్చారు.

ధ్యానమందిరము ఇది ప్రవేశద్వారం దగ్గర్లో ఉంటుంది. ఇక్కడి ఒక ఆసక్తిదాయక అంశం తలగడతో పాటు ఉన్న మంచం ఆకారం. ఇక్కడ ప్రాచీన కాలంలో ఋషులు



ఉండేవారని స్థానిక కథనం. ఈ ధ్యానమందిరాన్ని బౌద్ధ భిక్షువులు ఉపయోగించేవారు. అప్పటి అవశేషాలు ఎన్నో ఇక్కడ లభ్యం కాగా అవి ఇప్పుడు అనంతపురంలోని మ్యూజియంలో ఉన్నాయి. వేయిపడగలు ఇక్కడి శిలాస్ఫటికాల కూర్పు నాగుపాము పడగను తలపిస్తుంది. పైకప్పు నుంచి వేలాడే శిలాస్ఫటికాలు వేల నాగుపాములు పడగలు విప్పాయా అన్నటు ఉంటాయి. మర్రిచెట్టు గది ఈ ప్రదేశం ఒక పెద్ద స్తంభంతో, పైనుంచి వేలాడే శిలాఫటికాలతో ఉండి, ఊడల మర్రిని తలపిస్తుంది. మండపం గుహల్లోని ఈ ప్రదేశం విశాలంగా, పక్కన శిలాస్ఫటికాలతో ఉంది ఒక మండపాన్ని తలపిస్తుంది.

బెలూం గుహలు కర్నూలు కు 109 కిలోమీటర్లు, హైదరాబాద్ కు 336 కిలోమీటర్లు, బెంగుళూరు కి కూడా 292 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. నంద్యాలకు 67 కిలోమీటర్లు, తాడిపత్రికి 32 కిలోమీటర్లు, జమ్మలమడుగుకు 47 కు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. బెలూం గుహలు చేరుకోవాలి అంటే కర్నూలు, నంద్యాల మీదుగా లేదా అనంతపురం జిల్లా తాడిపత్రి మీదుగా లేదా వైఎస్ఆర్ జిల్లా, జమ్మలమడుగు మీదుగా రోడ్డుమార్గం ద్వారా వెళ్లవచ్చు. రైలు ప్రయాణం ద్వారా అయితే తాడిపత్రి రైల్వే స్టేసన్ లో దిగి , అక్కడినుంచి రోడ్డుమార్గం ద్వారా చేరుకోవచ్చు. బెలూం గుహలు సందర్శించాక సమీపంలోని యాగంటి, బుగ్గ క్షేత్రాలను కూడా సందర్శించవచ్చు.

**సమీప ప్రాంతాలు**

బెలుం గుహల సమీపంలో కొలిమిగుండ్ల లక్ష్మీనరసింహా స్వామి గుడి అనే సందర్శక ప్రదేశం ఉంది. ఇది చుట్టూ మెట్లతో నిర్మించిన పాలరాతి కట్టడం.

# కీలక సమయం..అలసత్వం వద్దు..

:-పది విద్యార్థుల ప్రమాణాలను పరిశీలించిన ఎంఈవో-2..



**కోసిగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రానున్న రోజులు పదో తరగతి విద్యార్థులకు కీలక సమయమని, విద్యార్థులు అలసత్వం పాటించకుండ పరీక్షలకు సిద్ధంగా ఉండాలని ఎంఈవో-2శోభారాణి అన్నారు..శనివారం కోసిగి మండలంలోని పలు ఉన్నత పాఠశాలలను సందర్శించి పదో తరగతి విద్యార్థుల ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. పరీక్షలకు సంబందించి కొన్ని పశ్నలు అడిగి సమాధానం తెలుసుకున్నారు.అనంతరం ఎంఈవో-2 శోభారాణి మాట్లాడుతూ రానున్న 30 రోజులు అత్యంత కీలకమని, విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతిపరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయడంతో పాటు వివిధ సబ్జెక్టులలో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వందశాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.సెలవుల్లో ఉపాధ్యాయులు తప్పించరాదని, అత్యవసరమైతేనే తప్పఉపాధ్యాయులు సెలవు పెట్టరాదన్నారు.ముఖ్యంగా ఉపాధ్యాయులు ఆత్మ పరిశీలన, నిబద్ధతతో విద్యార్థులపై దృష్టి పెట్టి పరీక్షలకు సన్నద్ధంచేస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు.విద్యార్థుల జీవితాన్ని మలుపు తిప్పేది పదో తరగతి పరీక్షలేనన్నారు..ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి అర్థమయ్యే రీతిలో బోధించి పరీక్షలకు సన్నద్ధం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జెడ్‌పిబాలుర పాఠశాల హెచ్‌ఎం. ఖలీల్ అహ్మద్, ఎపీమోడల్ ప్రిన్సిపల్ సమీరారెడ్డి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొనా న్నరు.



## ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కె శ్రీనివాసులు



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ఉపాధ్యక్షులుగా కె శ్రీనివాసులు ఎన్నిక పట్ల ఏఐఎస్ఎఫ్ జిల్లాసహాయకార్యదర్శి ఎస్ శరత్ కుమార్ హార్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐవైఎఫ్ కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తు ప్రధానంగా యువత ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఎప్పటికప్పుడు స్పందిస్తు అనేక ఉద్యమాలు నిర్వహించారని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన మహాసభల్లో ఏఐవైఎఫ్ రాష్ట్ర నూతన ఉపాధ్యక్షుడిగా ఎన్నికకావడం జరిగిందని ఆయ తెలిపారు. రాష్ట్రంలో యువత ఎదురొ ్కంటున్న సమస్యలపై ఉద్యమించాలన్నారు.

## భీష్మ చరిత్ర భారతంలో ఒక సమున్నత శిఖరం



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** కురుక్షేత్ర యుద్ధ సమయంలో నిలువెల్లా గాయపడిన భీష్ముడు అంపవయ్య మీద ఉన్న సమయంలో ధర్మరాజుకు విష్ణు సహస్రనామాన్ని బోధించిన అనంతరం స్వచ్ఛంద మరణమనే వరంతో విష్ణు సాయుజ్యాన్ని పొందుతాడు. భీష్ముడు ఆయన భక్తిని మెచ్చిన కృష్ణపరమాత్మ అష్టమి మొదలుకొని దా ్వదశి వరుకు గల ఐదు రోజులు భీష్మపంచకంగా ప్రసిద్ధికెక్కుతాయని ముఖ్యంగా భీష్ముని మరణాంతరం వచ్చిన ఏకాదశి భీష్మ ఏకాదశిగా పరమ పవిత్రమైన రోజుగా ప్రసిద్ధికెక్కుతుందని వరమిచ్చాడన్నారు. బెస్త గంగపుత్ర సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ కోతిమిరా వెంకటేశ్వర్లు అధ్వర్యంలో భీష్మ ఏకాదశి వేడుకలు నిర్వహించారు. ఈభీష్మ ఏకాదశికే జయ ఏకాదశి అని కూడ పేరు. ఎందకంటే ఈరోజ ఏ కార్యం తలపెట్టినా ఆది ఖచ్చితంగా విజయవంతం అవుతుందన్న నమ్మకం. ఈభీష్మ ఏకాదశి నాడు విష్ణు సహస్రనామం పఠిస్తే అనేక శుభాలు కలుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బెస్త సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు టి అనిల్‌కుమార్, ట్రెజరర్ శేషశయన,విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, టి గోవిందు, లాయర్ శ్రీను, రాఘవేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ నర్సెస్, స్టాఫ్ నర్సెస్‌ల సమస్యలు పరిష్కరించండి



**కర్నూలు హాస్పిటల్. ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** హెడ్ నర్సెస్, స్టాఫ్ నరె ్సస్ సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు ఎం లీలావతి, సెక్రెటరి సి బంగారి, ట్రెజరర్ లక్ష్మీ నరసమ్మ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యంను కలిసి 48 పేజిల వినతిపత్రాన్ని సమర్పించారు. స్పందించిన ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## రాయలసీమ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

**చాగలమర్రి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ఈనెల 15, 16 తేదిలో గ్రేటర్ రాయలసీమస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈసందర బ్ంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ జిల్లా రాజుపాలె ం మండలంలోని రాజుపాలెం గ్రామంలో ఉన ్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.15,016లు, రెండవ బహుమతి రూ.12,016లు, మూడవ బహుమతి రూ.10,016లు, నాల్గవ బహుమతి రూ.8,016లు నగదుతో పాటు మెమోంటోలు అందజేస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే అసక్తిగల క్రీడాకారులు పూర్తివివరాల కొరకు 9000659990, 9581899813 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

## హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులు చేపట్టాలి



**పత్తికొండ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** హంంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని,రిజర్వాయర్ కింద ఉన్న ఆయుకట్టు స్థిరకరణ పనులు పూర్తి చేసేందుకు తగిన నిధులు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య,జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమండ్ చేశారు. శనివారం స్తానిక శాంతి టాలెంట్ స్కూల్‌లో అఖిలపక్ష పార్టల రౌండ్ టేబుల్ సమావేశం మండల కార్యదర్శి డి.రాజుసాహెబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు హంంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఆరు లక్షల 25 వేల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల జనాభాకు త్రాగునీరు అంధించడమే లక్ష్యంగా పెట్టుకున్న హంంద్రీనీవా ప్రాజెక్టు పాలకుల నిర్లక్ష్యం కారణంగా పూర్తిగా విఫమైందని వారు విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి పంట పొలాలకు సాగునీరు అంధించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని నాయకులు పిలుపు నిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ముత్యాల తిరుపాల్, వైసిపి మండల కన్వీనర్ కారం నాగరాజు, మాజ సర్పంచ్ సోమశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నబిరసూల్, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మమామ్మద్ హుస్సేసన్, లోక్‌సత్తా పార్టీ నాయకులు జయరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ సాధన కోసం వాల్మీకులు పోరాటం చేయాలి



**పత్తికొండ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** వాల్మీకి జాతి కోసం ఎస్టీ సాధన కోసం ప్రతి వాల్మీకి పోరాడాలని నాయకులు పిలుపు నిచ్చారు. శనివారం పత్తికొండలోని శ్రీవాసవి కళ్యాణ మండపంలో తాలూకా వాల్మీకి ఉద్యోగులు మరియు ఉపా ధ్యాయలు, వీ.ఆర్.ఏ. సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా నాయకులు వాల్మీకి జాతి కోసం ఎస్టీ సాధనకై అనుసరించవలసిన పోరాట కార్యక్రమాలపై సుధీర్ఘంగా చర్చించారు. పలువురు తమ సలహాలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ముక్కన్నా, నీలకంఠ, వేంకటేశ్వర్‌రెడ్డి,ఆదోని లక్ష్మికాంత్, భీంనాయుడు,సుకుమార్, పత్తికొండ తాలూకా వి.ఆర్.ఏ.సంఘం అధ్యక్షుడు అంజి, ఆస్పరి శ్రీనువాసులు,గోవర్ధన్‌నాయుడు, ఏ.వి.నాయుడు,బి.టి. గోవిందు,ఆస్పరి సాయిబాబ, ఆర్.ఐ.రవికుమార్, వెంకటరాయుడు,రమేష్, రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.


## వైకాపా మున్సిపల్ విభాగం అధ్యక్షుడుగా అలూరికృష్ణ



**నందికొట్కూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** వైకాపా మున్సిపల్ విభాగం అధ్యక్షుడగా కౌన్సిలర్ ఆలూరి కృష్ణను పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పార్టీ అధిష్టానం, బైరెడ్డి సిద్దార్థరెడ్డి నాపై నమ్మకం ఉంచి అప్పగించిన భాధ్యతను వారి ఆశిస్సులతో పార్టీ కోసం పనిచేస్తానని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్యశిబిరానికి ధుమ్మాకొట్టిన వైద్యాధికారి

-సంచార చికిత్స వైద్యశిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి అందిస్తున్న వైద్యమే రోగుల దిక్కు




**రుద్రవరం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్యశిబిరాలు నిర్వహిస్తుంది. వైద ్యశిబిరాల ద్వారా ప్రజలకు వైద్యసేవలు అందించే వైద్యాధికారి వైద్యశిబిరానికి ధుమ్మా కొట్టారు. మండలంలోని యల్లావత్తుల గ్రామంలో 104 వాహనం ద్వారా సంచార చికిత్స వైద్యశిబిరాన్ని శనివారం నిర్వహిం చారు. ఈవైద్యశిబిరంలో వైద్యపరీక్షల నిమిత్తం వచ్చిన గ్రామస్థులకు వైద్యాధికారి లేకపోవడంతో ఎంఎల్ హెచ్‌పి, సిబ్బంది మాత్రమే రోగులకు వైద్యసేవలు అందించారు. వైద్యాధికారితో వైద్యపరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన గ్రామస్థులకు వైద్యాధికారి లేకపోవడంతో ఉన్న సిబ్బందితోనే వైద్యం సరిపెట్టుకున్నారు. దగ్గు, జలుబు, బీపీ వంటి చిన్న చిన ్న రోగాలకు సిబ్బంది వైద్యపరీక్షలు అందిస్తారని మరి పెద్దరోగాలకు వైద్యాధికారితో చూపించుకోవాలంటే వైద్యాధికారి రాలేదని గ్రామస్థులు నిరాశతో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తలపెట్టిందని అందుకు భిన్నంగా వైద్యాధికారి శిబిరానికి రాకుండా ధుమ్మా కొట్టడం ఏమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఈవైద్యశిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి శాంతి, సూపర్‌వైజర్ ఝాన్సీరాణి, డేటా ఎంట్రి అపరేటర్ ప్రశాంత్, ఆశా వర్కర్లు, సిబ్బంది ఉన్నారు. ఇప్పటికైన సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వైద్యశిబిరాల్లో వైద్యాధికారులు పాల్గొని రోగులకు వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి ప్రదీప్‌రెడ్డి ఆర్థికసాయం

:-కుటుంబ సభ్యులకు రూ.10,000 అందజేత



**పరమాన్‌దొడ్డి(మంత్రాలయం), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బొజ్జయ్య కుటుంబానికి వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి శనివారం ఆర్థికసాయం చేశారు.ఈనెల 3వ తారీఖున సుగాలి బొజ్జయ్య అనే వైసిపి కార్యకర్త తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ప్రదీప్‌రెడ్డి కార్యకర్త కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు.అధైర్య పడవద్దు కుటుంబ ససభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కుటుంబ సభ్యులకు రూ.10,000 ఆర్థికసాయం చేశారు.కావున కుటుంబ సభ్యులకు పార్టీ తరుపున అప్పివిధాలా ఆదుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సత్తిరెడ్డి, సింగరాజనహళ్ళి, నాగలాపురం సర్పంచ్‌లు మధుసుదన్‌రెడ్డి,హనుమంతురెడ్డి,పాండునాయక్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వేత్త ఆవుల నారాయణరెడ్డి కుమారుని పెండ్లి వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు



**పాములపాడు (రూరల్), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పాములపాడు మండలం భానకచెర్ల గ్రామంలో జన్మించి హైదరాబాదులో పారిశ్రామిక వేత్తగా ఎదిగిన ఆవుల నారాయణరెడ్డి కుమారుడు రామ మేఘనాద్‌రెడ్డి, ఆరికట్ల జయ ప్రతాపరెడ్డి కూతురు హృతికల పెండ్లి వేడుకలకు ప్రముఖులు హాజరయ్యారు. శనివారం కర్నూలులో జరిగిన ఈ పెండి ్ల వేడుకలకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, గౌరు వెంకటరెడ్డి, మాండ్ర శివానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గంగుల ప్రతాపరెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, సాయి ప్రసాద్‌రెడ్డి, తోగూరు అర్థర్, టీజీ వెంకటేష్, వైసీపీ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎస్వీ మోహన్‌రెడ్డి, విష్ణువర్థన్‌రెడ్డి, ఆత్మకూరు, నందికొట్కూరు నియోజకవర్గాల్లోని అయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, టిడిపి, వైసీపీ వివిధ పార్టీల నాయకులు అధికారులు పెద్ద సంఖ్యలో పెండ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా పరిశుద్ధాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు




**నంద్యాల టెక్కె, 08 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** నంద్యాలలో నూతనంగా నిర్మించిన పరిశుద్ధ సిలువ అధ్యక్ష ఆలయం ప్రతిష్ట మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పరిశుద్ధ ఆలయంలో ప్రతి ఏడాది ఫిబ్రవరి 8వ తేది నిర్వహించే కృతజ్ఞతార్పణ పండుగతో పాటు నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవం కావడంతో క్రైస్తవులు పెద్దఎత్తున పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఇంచార్జి బిషప్ కోర్నేలియస్ దంపతులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో తప్పెట్లు, మేళతాళాలతో ఊరేగించారు. ఈసందర్భంగా కేరళ బృందం డప్పు వాయిద్యాలు అలరించగా బాణా సంచా ప్రదర్శన కనువిందు చేయగా చెక్క భజన కార్యక్రమం ఆకట్టుకుంది. పరిశుద్ధ సిలువ అధ్యక్షాలయంలో కృతజ్ఞతార్పణ పండుగను పురస్కరించుకుని శనివారం ఉదయం ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం ఊరేగింపుగా వెళ్లి నూతన ఆలయ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన బిషప్‌లు, ఆలయ డీనరీ ఛైర్మన్ కొత్తమాసి జోసఫ్, ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రభుదాస్, కోశాధికారి స్టీఫెన్‌తో పాటు పాస్టర్లు, సభ్యులు, క్రైస్తవులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కాపు, బలిజ కుల రుణాల ధరఖాస్తు నిబంధనలు సడలించాలి

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం కాపు, బలిజ కులాల వారికి స్వయం ఉపాధి పథకం ద్వారా అందజేస్తున్న సబ్సిడితో కూడ బ్యాంకు రుణాల నిబంధనలు సడలించాలని కర్నూలు నగర బలిజ సంఘం అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మన్న, రవికుమార్‌లు డిమాండ్ చేశారు. పథకం ప్రారంభం మరియు నమోద చేసుకోవడానికి చివరి తేదిలు సరిగా ప్రచారంచేయకపోవడంతో చాల మంది ధరఖాస్తు చేసుకోలేకపోయారని ధరఖాసు ్త చేసుకోవడానికి కుల ధృవీకరణ పత్రం తప్పనిసరి కనుక ఆ పత్రం పొందానికి మూడు నాలుగు రోజులు సమయం పడుతుందని ఈనెల చివరి వరకు ధరఖాస్తు చేసుకోవడానికి వీలు కల్పించాలని కోరారు. వయో పరిమితిని 50 సంవత ్సరాల నుండి 60 సంవత ్సరాలకు పెంచాలని కోరారు. సమావేశంలో సంఘ ప్రధాన సలహాదారులు పత్తి ఓబులయ్య, సింగంశెట్టి సోమశేఖర్, ఈశ్వర్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# అంతా జీరో వ్యాపారం..!

- కర్ణాటక నుండి అక్రమంగా సరుకులు తరలింపు
- సరిహద్దు ప్రాంతం నుండి సేల్స్ ట్యాక్స్ చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వ్యాపారస్తుడు
- సేల్స్ ట్యాక్స్ ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు వచ్చినా ఆ వ్యాపారస్తుడిని సంప్రదించాల్సిందే..!

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**

ఆలూరు పట్టణంలోనికి యథేచ్ఛగా కర్ణాకట రాష్ట్రం బళ్లారి నుండి ఎలాంటి సేల్స్ ట్యాక్స్ చెక్‌పోస్టు లేకపోవడంతో యథేచ్ఛగా శని, ఆదివారాల్లో రాత్రి సమయంంలో నిత్యవసర సరుకులతో పాటు గుట్కా, పాన్ మసాలా వంటి వాటిని ప్రతి రోజు ఒక ఆటోలో బళ్లారి నుండి కిరాణ సరుకులు తరలిస్తున్నారు. ఈ సరుకు మొత్తానికి సుమారుగా ప్రభుత్వానికి రూ.20వేలు సేల్స్‌టాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. కాని ప్రభుత్వానికి ఎలాంటి ట్యాక్స్‌లు చెల్లించకుండా వాటిని యథేచ్ఛగా ఆలూరుకు తరలిస్తున్నారు. వీటన్నింటికి ప్రధానంగా ఆలూరులో ఒక కిరాణ దుకాణ యజమాని కనుసన్నల్లో జరుగుతుందని మిగతా కిరాణ షాప్ యజమానులు ఆరోపిస్తున్నారు. అయితే వీటి పై ఏ కిరాణషాప్ యజమాని అయిన ప్రశ్నిస్తే ఉదయమే ఆ దుకాణం పై సేల్స్ ట్యాక్స్ అధికారులు దాడులు చేస్తారనే భయంతో ఎవరికి చెప్పుకోలేక సతమత మవుతున్నారు. అయితే దీన్నంతటికి ఆ కిరాణషాప్ యజమాని సభ్యుడిగా ఉన్న యూనియన్‌లో మిగతా కిరాణషాప్‌ల వారు సభ్యులుగా చేరకపోతే ఇటువంటి దాడులు తప్పవన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. శని, ఆదివారాల్లో కాకుండా ఇటు గుంతకల్, ఆదోని నుండి వచ్చే సరుకులు కూడా ఈ యజమానే



కనుసన్నల్లో సేల్స్ ట్యాక్స్ అధికారులు జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే గత ముప్పైయేళ్ల నుండి మెయిన్ బజారులో ఒక కిరాణషాప్ ఓనర్ దగ్గర ఆ రికార్డులు ఉండడంతో ఇటు సేల్స్ ట్యాక్స్ అధికారులు ప్రతి అధికారి ఆయనను వచ్చి సంప్రదించిన వెంటనే మిగతా షాప్‌లకు వెళ్లి దాడులు చేస్తున్నారని మిగతా దుకాణదారులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ప్రధాన రోడ్డులో ఉన్నటువంటి మూడు షాప్‌లు బళ్లారి నుండి ప్రైవేట్ బసు ్సలతోపాటు రాత్రి సమయంలో విమల్, మధు గుట్కాలు కిరాణ సరుకుల ముసుగులో తెచ్చుకుంటున్నారని వీటి మీద సుమారుగా 40శాతం ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుందని అలా కాకుండా వీటన్నింటిని ఆసరాగా చేసుకుని ఆ యజమాని సేల్స్ ట్యాక్స్ అధికారులు తన మాట వినే విధంగా చేసుకున్నారు. వీటన్నింటి పై జిల్లా అధికారులు విచారణ చేపట్టి సంబంధిత రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని మిగతా దుకాణదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉజ్వల భవిష్యత్తును పెంపొందించుకోవాలి

**-మాజీ ఎంపీ టీజీ వెంకటేష్**
**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః**

మారుతున్న కాలానికి అనుగుణంగా మంచి అవకాశాల కోసం క్రీడాకారులు సాధనచేసి ఉజ్వల భవిష్యత్తును పెంపొందించుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శనివారం కర్నూలు క్లబ్ టెన్నిస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన 11వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌టెన్నిస్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మీసాధనకు అనుగుణంగా విద్య ఉద్యోగ అవకాశాలు ఉండే క్రీడలను ఎంచుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యం, మానసిక వికాసం లభిస్తుందన్నారు. విద్యార్థులు నిరంతర శారీరక శ్రమ ద్వారా రాణిస్తే ఆరోగ్యం పెంపొందింది అన్నారు. విశిష్ట అతిథి వాసవి పాఠశాల కరస్పాండెంట్ ధన్య, రాష్ట్ర సాఫ్ట్‌టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, జిల్లా సంఘం కార్యదర్శి శావాల నవీన్, కొండేపోగు చిన్న, సుంకన్న, సుప్రియ, గీత, సంఘ ప్రతినిధులు రేవంత్, సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు గీత, సుప్రియ, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## వివాహంలో విషాదం..

- పెళ్లి మెరవణి..ఆగిన యువకుడి ప్రాణి..
- మెరవణిలో డ్యాన్సు చేస్తూ కుప్పకూలిన యువకుడు..

**కోసిగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



పెళ్లి అంటే ఒక సంబరం..ముఖ్యంగా అంబరాన్ని దాటి సంబరాలు చేసుకునే సందడే సందడి..పెళ్లి మరుసటి రోజున రాత్రి వేళలో వధువు ఇంటి వద్దజరిగే మెరవణిలో అందరు ఆడుతూ పాడుతూ చిందులు వేస్తారు.. అలాంటి సమయంలో పెళ్లి కుమార్తెకు వరసకు అన్న అవుతున్న వీరేష్ అనే యువకుడుచెల్లి మెరవణిలో డ్యాన్సు వేస్తూ కుప్పకూలి మృతి చెందాడు..కోసిగికి చెందిన కొర్వి వీరేష్(28) అనే యువకుడు ఉపాధి నిమిత్తం గత కొని ్న ఏళ్లుగా బళ్లారినగరంలో సెంట్రింగ్ పనులు చేసుకుంటూ కాలం గడిపేవాడు..ఈ నేపథ్యంలో వరసకు తనకు చెల్లెలు అవుతున్న వధువు వివాహానికి స్వగ్రామానికి వచ్చాడు.కాగా శుక్రవారం పెద్దతుంబళంలో వివాహం జరిగింది.. ఇందులో భాగంగా రాత్రి జరిగే మెరవణిలో చెల్లెలు కోసం స్టెప్‌లు వేస్తూ చెందులు తొక్కుతూఆనందంతో గంతులు వేస్తునా ్నడు.. మెరవణిలో సర్వం తానై డిజెకు సంబందించి పాటలకు హుషారుగా డ్యాన్సు వేస్తున్న సమయంలో అకస్మత్తుగాకూలి పోయాడు..దీంతో గమనించిన బంధువులు కుప్పకూలిన వీరేష్‌ను వెంటనే స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు.. అప్పటికే యువకుడు మృతి చెందినట్లువైద్యులు చెప్పడంతో వివాహం కాస్తా విషాదంగా మారింది..ఇక మృతి చెందిన యువకుడు వీరేష్‌ను కోసిగికి తీసుకొచ్చారు.. శనివారం బంధువులు అంతక్రియలు జరిపారు.. మృతుడికి భార్య సరోజమ్మ, ఒక బాబు, పాప ఉన్నట్లు బంధువులు తెలిపారు..పెళ్లి కోసం కుటుంబంతో వచ్చి ఇలా అంతర్థాంగా మృతిచెందడం భార్య, బంధువులు జీర్ణించుకోలేక రోధించారు.. వీరి రోధనలు మిన్నంటాయి.. విధి రాతను ఎవ ్వరు కూడా తప్పించలేరని పలువురు చర్చించుకుంటు చింతించారు..

## ప్రజలకు మెరుగైన వైద్యం అంధించాలి -ఎమ్మేల్యే



**పత్తికొండ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని నియోజకవర్గం ఎమ్మేల్యే కేఈ శ్యాంకుమార్ అన్నారు. శనివారం స్తానిక వైద ్యశాలలో ఆపరేషన్ థియేటర్ ఎమ్మేలే ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పత్తికొండ ఆస్పత్రిలో సిజరిన్ ఆపరేషన్లు జరగక అఇదు సంవత్సరాలు అయిందని, గత వైసిపి ప్రభుత్వంలో వైద్యశాలలకు నిధులు ఇవ్వక పోవడంతో ఆపరేషన్లు నిలిచి పోయాయన్నారు.ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సిజరిన్ ఆపరేషన్లు ప్రభుత్వ వైద్యశాలలో జరిగేటట్లు ఏర్పాటు చేయడం అయిందని ఎమ్మేల్యే తెలిపారు. మౌళిక వసతులు, టెక్నికల్ సిబ్బంది ఎంత మంది ఉన్నారు, అస్పత్రి వివరాలు, ఓపి ఎంత ఉంది అని మెడికల్ ఆఫీసర్ కల్పనను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వైద్యశాలను తనిఖీ చేసి రోగులకు అందుతున్న సేవలను ఎమ్మేల్యే అడిగి తెలుసుకున్నారు.పత్తికొండ డివిజన్ కేంద్రం ప్రభుత్వ వైద్యశాలను 30 పడకల ఆస్పత్రి నుండి 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ది చేస్తానని ఎమ్మేల్యే తెలిపారు. అనంతరం అభివృద్ది కమిటీ చైర్మన్‌గా ఎమ్మేల్యే శ్యాంకుమార్, డైరెక్టర్లుగా టిడిపి జిల్లా ఉపాధ్యాక్షుడు సాంబశివారెడ్డి, అడ్వకెట్ సురేష్‌ఖుమార్, తెలుగుయువత రాష్ట్ర నాయకుడు బత్తిన లోక్‌నాథ్,ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గం కన్వీనర్ గోవర్ధన్‌నాయుడు,, కురవ సంఘం డైరెక్టర్ పర్ల శ్రీనువాసులు, నాయకులు, వైద్స సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

**పాములపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః**



అప్పుల బాధతాళలేక ప్రసాద్ అనే కౌలు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున ్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు వారికంటు సొంతపొలం లేదు కాగ మూడు సంవత ్సరాల నుండి మండలంలోని జూటూరు గ్రామంలో 12 ఎకరాలు పొలం కౌలుకు తీసుకొని మొక్కజొన్న, మిరప, కందిపంటలు సాగుచేస్తున్నారు. ఇందుకోసం సుమారు రూ.26 లక్షలు అప్పులు చేశారు. వ్యవసాయంలో పూర్తిగా నష్టం రావడంతో అప్పులు తీర్చలేననే మనోవేధను గురయి జనవరి 9న పురుగుల మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స ్సలు నిర్వహించి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు మెరుగైన వైద్యం కోసం తరలించారు. అక్కడ కోలుకోలేక మృతిచెందాడు. ఇతనికి భార్య, ఇద్దరు కుమారులున్నారు.

# కన్నులపండుగలా.. లంకాదహనం..!

**: లంక దహనాన్ని తిలకించేందుకు వేల సంఖ్యలో భక్తులు**







**హుళగుంద, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

హుళగుందలో శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవంలో భాగంగా శనివారం సాయంత్రం నిర్వహించిన లంకాదహనం కార్యక్రమం అశేష జనవాహిని మద్య కన్నులపండుగగా అంగరంగ వైభోగంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసేని విరుపాక్షి, ఆలూరు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ లంకదహన కార్యక్రమంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి తెదప ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ పక్కపక్క న కూర్చోవడం లంక దహనాన్ని తిలకించడం విశేషం ఇలాంటి కార్యక్రమంలో లంక దహన కార్యక్రమంలో అందరితో పాటు ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఒకపక్క కూర్చొని లంక దహనాన్ని ఆనందిస్తున్నారు వచ్చిన భక్తులు తమ ప్రజాప్రతినిధులు చూసి అవాక్కయ్యారు ఆలయ ధర్మకర్త రాజాపంపన్నగౌడ్, సిద్ధార్థగౌడ్లు శివన్న గౌడ్ హరీష్ గౌడ లంకాదహనాన్ని ప్రారంభించారు. అంతకుముందు శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయ సన్నిధిలో తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఎమ్మెల్యే విరుపాక్షి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు లంకాదహనాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేవిరుపాక్షి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ శ్రీ సిద్దేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. దేవాలయ ఆవరణలో లంకాదహన కార్యక్రమం గంటపాటు జరిగింది. విచ్చేసిన భక్తులు ఆనందంలో మునిగితేలారు. ఆలూరు సిఐ వెంకట చలపతి, హుళగుంద ఎస్ఐ బాల నరసింహులు చిప్పగిరి, హలహర్వి ఆస్పరి ఎస్ఐలు 60 మంది సిబ్బందితో భారీ పోలీస్బందోబస్తు నిర్వహించారు. పాల్గొన్నారు. బీసీ ప్రెసిడెంట్ మిక్కిలిని ప్రసాద్ వీరభద్ర గౌడ్ తనయుడు గిరి మల్లేష్ గౌడ్ కొడాలి వేణుగోపాల్ కిరణ్ బాబు (బాబీ) మిక్కిలినేని శ్రీనివాసులు రావు అబ్దుల్ సబ్యాన్ పరిశ్రామికవేత్త శివ ప్రసాద్ సిబిఎన్ ఆర్మీ ముల్లా మొయిన్ విజయ్ శేషప్ప ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాములు వైకాపా మండల కన్వీనర్ షఫీవుల కాకి పకీరప్ప పాల్తూరు గోవిందు హనుమప్ప కోగిలతోట శేషప్ప రహమతుల్లా ఆసిఫ్ పాల్గొన్నారు.

## ఎర్రచందనం ముద్దాయిలకు జైలు శిక్ష, జరిమాన

**చాగలమర్రి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః**

ఎర్రచందనం ముద్దాయిలకు జైలు శిక్ష, జరిమాన విధించినట్లు డివనిపెంట ఫారెస్టర్ రామకృష్ణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం రేంజ్‌పరిధిలోని డివనిపెంట సెక్షన్ పరిధిలో పెద్దవంగలి బీట్‌లో ఎర్రచందనం కేసులో అరెస్టు అయిన రుద్రవరం మండలం ఆలమూరు గ్రామానికి గగ్గర వెంకటరమణ, పుట్టనాల నరసింహులు, అక్కెం మద్దిలేటి, షేక్ ఉశేన్‌వలిలను ఎర్రచందనం కేసులో అరెస్టుచేసి కోర్టులో హాజరుపరచగా ఆళ్లగడ్డ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారికి సంవత ్సరం జైలుతో పాటు వేయ్యిరూపాయలు జరిమాన విధించినట్లు తెలిపారు. వీరు తిరిగి అప్పీలుచేసుకోవడంతో శనివారం తిరుపతిలో ఎర్రచందనం కోర్టు వీరి అప్పీలును రద్దుచేసి యధావిధిగా సంవత ్సరం జైలుశిక్ష, రూ.1000లు జరిమాన విధించడంతో జిల్లా జడ్జీ అదేశాల మేరకు వీరిని చిత్తూరు జిల్లా జైలుకు తరలించినట్లు తెలిపారు.



## కత్తి శ్రావణిరెడ్డి చేసిన ఆరోపణ వాస్తవం కాదు

**-ఈఎన్‌టి డా.మధుసూధన్‌రావు**
**నంద్యాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధిః**

కత్తి శ్రావణి నాపై చేసిన ఆరోపణలు వాస్తవం కాదని అవాస్తవమని ఈఎన్‌టి వైద్యులు మధుసూదన్‌రావు కొట్టిపడేశారు. ఈసందర ్భంగా డా.మధుసూధన్‌రావు విలేఖరుల సమావేశంలోమాట్లాడుతూ మొదటగా ఆమె పూర్వీకులు 1958లో కోర్టు డిక్రీ ఇచ్చిన తీరు ్ప ప్రకారం 110 సర్వే నందు రైతునగరంలో వారికి ఎటువంటి హక్కులేదన్నారు. మా దగ్గర అన్ని లింకు డాక్యుమెంట్‌లు ఎవరి దగ్గర కొన్నవి ఉన్నాయని తెలిపారు. మాకు అమ్మిన వాళ్లు ఇప్పటికి పొలం గుత్తకు చేసుకుంటున్నారన్నారు. డిటి రమాదేవికి రూ.50 లక్షలు లంచం ఇచ్చినట్లు చెప్పడం ఆమె దగ్గర ఉన్న విడియో సాక్ష్యాని ్న చూపించాలని సవాల్ విసిరారు. ఆ భూమి 2008 సంవత ్సరం నుండి 17 సంవత ్సరాలుగా నేనే అనుభవిస్తున్నాను. నా అనుభవంలో ఉన్నదని ఎమ్మార్వో శ్రీనివాసులు ఇచ్చిన తీరు ్ప ప్రకారం 1956 నుండి కత్తి శ్రావణిరెడ్డి పూర్వీకులు ఏ రోజు ఆ భూమిలో ఉండడం లేదని తెలిపారు. అంటే 67 సంవత ్సరాల వరకు కూడ వారు ఆ భూమిలోకి ఎప్పుడు హక్కులోలేరని వారికి ఏ హక్కు లేదని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. జాతీయ బ్యాంకు ఇచ్చిన వ్యవసాయ రుణాలను కూడ మేం ఉపయోగించి దాన్ని వ్యవసాయం చేసుకుంటున్నామన్నారు. సమాజంలో మధుమణి కుటుంబ విద్య, వైద్యం, ఆరోగ్యం, క్రీడలు ఇప్పుడు స్వర్గధామం అనే హిందూ శ్మశాన వాటికని పునరుద్దరించడంలో మధుమణి చారిటబుల్ సొసైటి ద్వారా ఎన్నో సేవలు చేస్తున్నామన్నారు. అటువంటి మా కుటుంబాలన్ని నిందారోపణలతో అవాస్తవాలైన ఆరోపణలతో కబ్జాలు, అరాచకాలు సేవ ముసుగులాంటి పదాలు వాడి మా యొక్క పరువు ప్రతిష్టకు భంగం కలిగించినందువల్ల ఆమె మీద చట్టరీత్యా న్యాయవాదుల సలహా మేరకు పరువునష్టం దావా వేయడానికి కూడ మేము వెనుకాడమన్నారు.

## రెండు గడ్డివాములు దగ్ధం

**: రూ 60000 ఆస్తి నష్టం**

**హుళగుంద, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో రెండు గడ్డివాములు దగ్ధమైనట్లు బాధితులు రైతులు హరిజన చిన్న ఈరన్న. ఇస్వి సవారప్ప లు అన్నారు ఈ సందర్భంగా శనివారం మధ్యాహ్నం అనుకోకుండా ఒక్కసారిగా గడ్డివాములకు మంటలు చలరేగడంతో సానికులు ఆలూరు ఫైర్ స్టేషన్ కి సమాచారం అందించారు చుట్టుపక్కల ఉన్న రైతన్నలు హటాహుటిగా తరలి నీళ్లు చల్లడంతో పక్కలో ఉన్న గడ్డివాములకు ఇబ్బంది రాలేదన్నారు ఫైర్ సిబ్బంది వచ్చే సమయానికి గడ్డివాములు దగ్ధమయాయని కలి బూడిద అయ్యాయని పశువులకి పశుగ్రాసం ఎలా అని బాధితుల వాపోయారు వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వారు సూచించారు



## మంత్రి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బిసి కార్పొరేషన్ ఈడి

**నంద్యాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధిః**

రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను బీసీ కార్పొరేషన్ ఈడి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర ్భంగా వారు బీసీ కార్పొరేషన్ ద్వారా విడుదల కాబోతున్న కార్పొరేషన్ రుణాల గురించి చర్చించడం జరిగింది. అర్హులైన వారందరికి కార్పొరేషన్ ద్వారా రుణాలను అందివ్వాలని మంత్రి ఫరూక్ ఈడిని అదేశించారు.



## జాతీయరహదారిపై కారు బోల్తా ఒకరు మృతి

**- ఇద్దరికి గాయాలు,2 సంవత్సరాల బాబు సురక్షితం..**

**వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని 44వ జాతీయరహదారిపై సూదేపల్లి బస్‌స్టాప్ దాటాక డోన్ వైపున శనివారం ఓ కారు అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో ఒక వివాహిత మహిళ మరణించగా ఇద్దరికి రక్తగాయాలు అయ్యాయి.అయితే 2 సంవత్సరాల బాబు సురక్షితంగా బయటపడ్డాడు.**

**వెల్దుర్తి,ఫిబ్రవరి8,ప్రభాతవార్త**

క్షతగాత్రుల వివరాల మేరకు హైదరాబాద్ నుంచి అనంతపురానికి మహేశ్వరి తన భర్త పవన్‌కుమార్‌రెడ్డి,మరిది అమర్‌నాథ్‌రెడ్డి,తన కుమారుడు 2 సంవత్సరాల వియాన్ష్‌తో కలిసి బయలేదేరారు.వారు ప్రయాణిస్తున్న కారు వెల్దుర్తి హైవే మీదుగా సూదేపల్లి బస్‌స్టేజి దాటాక అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో మహేశ్వరి(32) అక్కడికక్కడే మరణించింది.భర్త పవన్‌కుమార్‌రెడ్డి,మరిది అమర్‌నాథ్‌కు రక్తగాయాలు అయ్యాయి.ఇక 2 సంవత్సరాల బాబు స ్వల్పగాయాలతో సురక్షితంగా బయట పడ్డాడు.క్షతగాత్రులను వెల్దుర్తి సిహెచ్‌సికి తరలించారు.అయితే వైద్యులు సిపిఆర్ చేసిన ఫలితం లేకపోయింది.మహేశ్వరి అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు.గాయాల పాలైన వారికి వైద్యచికిత్సలు అందించారు.వీరు సత్యసాయి జిల్లా,బత్తలపల్లి మండలం,గుమ్మలకుంట గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు.ఈ ప్రమాదంపై వెల్దుర్తి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## వ్యక్తి పై హత్యాయత్నం కేసు నమోదు


**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని వంకదార చిన్న చెన్నప్ప పై హతా ్యయత్నం కేసు నమోదుచేసినట్లు సీఐ రమేష్‌బాబు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే వంకదార చిన్న చెన్నప్ప ఒక కేసులో ముద్దాయి అయినందున అతన్ని అరెస్ట్‌చేసి క్రైమ్ వెహికల్ కోసం బెలుం వైపు పోలీసు వాహనంలో వెలుతుండగా మార్గమధ్యంలో పోలీసులను చంపాలనే ఉద్దేశ్యంతో రన్నింగ్‌లో వాహనం స్టీరింగ్‌ను బలవంతంగా తిప్పడంతో వాహనంలో ఉన్న నలుగురు పోలీసులకు గాలయాలయ్యాయి. ఈ విషయం పై సదరు కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముద్దాయి వంకదార చిన్న చెన్నప్ప పై కొలిమిగుండ్ల పోలీసులు హతా ్యయత్నం కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్ బాబు తెలియజేశారు. ఈ వ్యక్తి ఇతర వ్యక్తుల పై బెదిరింపులకు పాల్పడుతూ తప్పుడు కేసులు పెడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ మేరకు చిన్న చెన్నప్పను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.



# చీపురును ఛీ.. కొట్టిన ఢిల్లీ ప్రజలు..!

- ఢిల్లీ ప్రజలు కమలంకు పట్టం కట్టారు
- ఘనంగా బిజెపి విజయ ర్యాలీ ఉత్సవం



**ఆదోని,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:**

ఢిల్లీలో వెలువడిన ఎన్నికల ఫలాతాల్లో కమలం ఘనవిజయం సాధించిందని ఢిల్లీప్రజలు చీపురును ఛీకొట్టి కమలానికి పట్టాంకట్టారని ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో 14 రోజులు పాల్గొన్నానని ఎంఎల్‌ఏ డా.పార్థసారధి అన్నారు.శనివారం పట్టణంలోని అభయాంజనేయస్వామి దేవాలయం నుండి ర్యాలీగా బయలుదేరి భీమాస్,శ్రీనివాస్ భవనం కూడలి గుండా ఢిల్లీ ఎన్నికల విజయోత ్సవ ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఒకమతానికి చెందింది కాదని,అందరిలో సమానంగా ఉండే ప్రభుత్వమని అందుకోసమే ఢిల్లీ ్రజలు బిజెపి ప్రభుత్వానికి పట్టంకట్టారని నేడు వెలువడిన ఎన్నికల ఫలితాల్లో బిజెపికి 48 స్థానాలు,ఆప్‌కు కేవలం 22 స్థానాలే వచ్చాయన్నారు.ఆదోనిని అభివృద్ధి చేసి చూపిస్తానని మాపార్టీ నాయకుల జోలికివస్తే ఎవ్వరినీ వదిలే ప్రసక్తే లేదని వైసిపి నాయకులు ఇప్పటివరకు ట్రైలర్ మాత్రమే చూశారని ముందుంది అసలు సినిమా అని ఇప్పటివరకు వైసిపి నాయకుల అవినీతి పరులపేర్లు దాదాపు 100 మందిదాకా ఉన్నాయని మిగతావారిని కూడా వదలేదిలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.